ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 01.07.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమాసియాలో పరిస్థితి చక్కదిద్దేందుకు దౌత్య ప్రయత్నాలే సరైన మార్గమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. పెట్రోలియం ఉత్పత్తులపై కస్టమ్స్ డ్యూటి మినహాయింపుని ప్రభుత్వం ఈ నెల 15 వ తేదీ వరకు పొడిగించింది.
3. విబీ జీ రామ్ జీ చట్టం కింద సవరించిన వేతనాల రెట్లు ఈరోజు అమల్లోకి వస్తాయి.
4. FIFA వరల్డ్ కప్ ఫుట్ బాల్ టోర్నమెంట్ లో ఫ్రాన్స్, నార్వే కూడా Round of 16కి చేరుకున్నాయి.

-----------------------------

**REV. PM-IRAN PRESIDENT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ మసౌద్ పెజెష్కియాన్‌తో టెలిఫోన్ ద్వారా మాట్లాడారు. ఈ చర్చల సందర్భంగా పశ్చిమాసియాలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు, భవిష్యత్తు కార్యాచరణ గురించి అధ్యక్షుడు పెజెష్కియాన్ ప్రధానమంత్రి మోదీకి వివరించారు. ఇరు దేశాల మధ్య కుదిరిన అవగాహనను ప్రధానమంత్రి స్వాగతించారు. అన్ని సమస్యలనూ కేవలం చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలనే భారతదేశ స్థిరమైన వైఖరిని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఆ ప్రాంతంలో శాశ్వత శాంతి, స్థిరత్వాన్ని నిర్ధారించడానికి  నౌకాయాన, వాణిజ్య స్వేచ్ఛను పరిరక్షించడానికి నిరంతర ప్రయత్నాలు జరగాల్సిన అవసరం ఉందని మోదీ స్పష్టం చేశారు. అలాగే శాంతి, స్థిరత్వం, ప్రాంతీయ సహకారానికి మద్దతు ఇవ్వడంలో ప్రధానమంత్రి మోదీ వ్యక్తిగతంగా పోషిస్తున్న పాత్రను ఇరాన్ అధ్యక్షుడు ఈ టెలిఫోన్ సంభాషణలో అభినందించారు. భారతదేశంలోని ఇరాన్

రాయబార కార్యాలయం తెలిపిన వివరాల ప్రకారం, భారతదేశంలో బ్రిక్స్ (BRICS) ఇంధన శాఖ మంత్రుల సమావేశాన్ని విజయవంతంగా ప్లాన్ చేసి, నిర్వహించడం పట్ల అధ్యక్షుడు పెజెష్కియాన్ సంతోషం వ్యక్తం చేశారు. బ్రిక్స్ వంటి బహుపక్ష వేదికల పరిధిలో ఇరాన్, భారతదేశాల మధ్య సహకారం భాగస్వామ్యం మరింత విస్తరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశంతో సంబంధాలను బలోపేతం చేయడానికి మరింతగా పెంపొందించుకోవడానికి ఇరాన్ కట్టుబడి ఉందని నొక్కిచెప్పిన ఇరాన్ అధ్యక్షుడు, ఇరు దేశాల మధ్య సంబంధాలు సుదీర్ఘ చారిత్రక వారసత్వం పరస్పర గౌరవంపై ఆధారపడి ఉన్నాయని పేర్కొన్నారు.

**NSD**

-------------------------------

**JAPAN - PM VISIT**:

జపాన్ ప్రధానమంత్రి సనాయ్ తకైచి మూడు రోజుల పర్యటన నిమిత్తం ఈ సాయంత్రం న్యూఢిల్లీకి చేరుకుంటున్నారు. భారతదేశంలో ఆమెకు ఇది మొదటి అధికారిక పర్యటన. రేపు ఆమె ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కలిసి 16వ భారత్-జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. ద్వైపాక్షిక సహకారానికి సంబంధించిన అన్ని అంశాలను సమీక్షించడానికి బలోపేతం చేయడానికి, అలాగే పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ, ప్రపంచవ్యాప్త సమస్యలపై అభిప్రాయాలను పంచుకోవడానికి ఈ శిఖరాగ్ర సమావేశం ఇరు దేశాలకు ఒక మంచి అవకాశాన్ని కల్పిస్తుంది. శతాబ్దాల నాటి సాంస్కృతిక, నాగరికత సంబంధాలు, ఆధ్యాత్మిక అనుబంధం, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, చట్టబద్ధమైన పాలన పట్ల పరస్పర గౌరవం వంటి పంచుకున్న విలువలలో భారత్-జపాన్ దీర్ఘకాలిక స్నేహం పాతుకుపోయిందని మా ప్రతినిధి తెలియజేశారు. భారత్-జపాన్ ద్వైపాక్షిక సంబంధాలు 2014లో 'ప్రత్యేక వ్యూహాత్మక ప్రపంచ భాగస్వామ్యం' స్థాయికి పెరిగాయి. రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 2027 నాటికి 75 ఏళ్లు పూర్తి కానున్న తరుణంలో, వివిధ రంగాలలో పరస్పర సహకారం మరింతగా బలపడుతోంది. వీటిలో వ్యాపారం పెట్టుబడులు, ఆర్థిక భద్రత, రక్షణ భద్రత, సైన్స్ అండ్ టెక్నాలజీ, సంస్కృతి ప్రజల మధ్య సంబంధాలు ఉన్నాయి.

**NSD**

-------------------------------

**EVE PREZ- AP VISIT**

**విద్యావంతులైన యువజనులు తమ నైపుణ్యాలు పెంచుకుంటూనే, తమ సంస్కృతి, మూలాలకు కట్టుబడి ఉండాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు** విశాఖపట్నంలో జరిగిన సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, మొదటి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. సమానత్వంతో కూడిన, అందరినీ కలుపుకుపోయే సమాజాన్ని నిర్మించడానికి విద్యను ఒక సాధనంగా ఉపయోగించుకోవాలని ఆమె విద్యార్థులకు పిలుపునిచ్చారు. చదువుకున్న ప్రతి యువకుడు వెనుకబడిన వారిని ముందుకు తీసుకురావడానికి సహాయపడాలని, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని సాధించడంలో తమ వంతు సహకారాన్ని అందించాలని ఆమె అన్నారు. కొత్త నైపుణ్యాలను పెంపొందించుకుంటూనే, తమ సమాజం, సంస్కృతి సంప్రదాయాలతో ఎల్లప్పుడూ ముడిపడి ఉండాలని చెప్పారు. సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వంటి సామాజిక న్యాయం అనే లక్ష్యంతో ఏర్పాటైన సంస్థలకు గిరిజన విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి అటవీ హక్కులను ప్రోత్సహించడంలో మరింత ఎక్కువ బాధ్యత ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. గిరిజన సాధికారత కోసం ఈ విశ్వవిద్యాలయం చేపట్టిన సైన్స్ అండ్ టెక్నాలజీ హబ్, ట్రైబల్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ క్షేత్రస్థాయి అభివృద్ధి కార్యక్రమాలను ఆమె అభినందించారు. గిరిజన భాషలు, మాండలికాలను పరిరక్షించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పిన ఆమె.. కోయ, సవర వంటి గిరిజన వర్గాల మాండలికాలను విశ్వవిద్యాలయం డాక్యుమెంటింగ్ లిఖితబద్ధం చేయడాన్ని శ్లాఘించారు.

**S/B - PRESIDENT**

**NSD**

-------------------------------

**GOVT- CUSTOM DUTY**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో కీలకమైన పెట్రోకెమికల్ ఉత్పత్తులపై పూర్తి కస్టమ్స్ సుంకం మినహాయింపును ప్రభుత్వం 2026 జూలై 15 వరకు పొడిగించింది.

అంతర్జాతీయ సప్లయ్ చైన్ లలో ఏర్పడిన అంతరాయాల కారణంగా తాత్కాలిక లక్షిత ఉపశమనంగా కేంద్ర ప్రభుత్వం అంతకుముందు నిన్నటి వరకు పూర్తి కస్టమ్స్ సుంకం మినహాయింపును ఇచ్చింది. ఈ కాలంలో దేశీయ పెట్రోలియం కంపెనీలను ఎల్పీజీ ఉత్పత్తిపై దృష్టి పెట్టాలని కోరినందున, దేశీయ మార్కెట్లో పెట్రోకెమికల్స్ తగినంత పరిమాణంలో అందుబాటులో ఉండేలా చూసేందుకు ఈ మినహాయింపును అందించారు. ప్రస్తుతం పరిస్థితి క్రమంగా సాధారణ స్థితికి వస్తున్నందున, ఈ చర్య ప్రభావిత రంగాలకు ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా మారడానికి తోడ్పడుతుంది. ఈ మినహాయింపు వర్తించే ఉత్పత్తుల జాబితా ఇంతకుముందు నోటిపై చేసిన విధంగానే ఉంటుంది. భారతదేశ ఉత్పాదక రంగానికి మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ సుంకం మినహాయింపు వల్ల పెట్రోకెమికల్ ఫీడ్‌స్టాక్ ఇంటర్మీడియట్స్‌పై ఆధారపడే ప్లాస్టిక్స్, ప్యాకేజింగ్, టెక్స్‌టైల్స్, ఫార్మాస్యూటికల్స్, కెమికల్స్, ఆటోమోటివ్ విడిభాగాలు ఇతర ఉత్పాదక రంగాలతో కూడిన విస్తృత శ్రేణి పరిశ్రమలకు ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నారు.

**NSD**

------------------------------

**VB-G-RAM-G-WAGE RATE**

కేంద్ర ప్రభుత్వం 'వికసిత్ భారత్ - గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ)', విబి-జి రామ్ జి (VB-G RAM G) చట్టం, 2025 కింద సవరించిన వేతన రేట్లను నోటిపై చేసింది, ఇవి ఇవాల్టి నుండి అమలులోకి వస్తాయి. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, అన్ని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలలో వేతన రేట్లను పెంచడం జరిగింది. ఈ కార్యక్రమం కింద నోటిపై చేయబడిన ఏ వేతనం కూడా ఈ స్థాయి కంటే తగ్గకుండా ఉండేలా చూసేందుకు, మొదటిసారిగా రోజుకు మూడు వందల రూపాయల తాత్కాలిక కనీస బేస్ వేతన రేటును ప్రవేశపెట్టినట్లు ఇందులో పేర్కొన్నారు. జాతీయ సగటు వేతనం ఉపాధి హామీ పథకం (MGNREGA) కింద రోజుకు 298.8 రూపాయల నుండి విబి-జి రామ్ జి కింద రోజుకు 327.4 రూపాయలకు పెరిగింది, ఇది సగటున 10 శాతానికి పైగా పెరుగుదలను సూచిస్తుంది.

**NSD**

------------------------------

**AMARNATH-YATRA**

వార్షిక అమర్‌నాథ్ యాత్రకు సంబంధించి, భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ 55 వేల మంది యాత్రికుల వసతి కోసం విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీ అమర్‌నాథ్ శ్రైన్ బోర్డ్ ఛైర్మన్ కూడా అయిన లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా యాత్రికుల మొదటి కాన్వాయ్‌ను జెండా ఊపి ప్రారంభించనున్నారు. 3,880 మీటర్ల ఎత్తులో ఉన్న అమర్‌నాథ్ గుహాలయంలోని స్వయంభూ శివలింగ దర్శనం కోసం సాగే ఈ 57 రోజుల తీర్థయాత్ర జూలై 3న ప్రారంభం కానుంది. అనంతనాగ్ జిల్లాలోని సంప్రదాయ 48 కిలోమీటర్ల నున్వాన్-పహల్గామ్ మార్గం ద్వారా, గందర్బల్ జిల్లాలోని కాస్త తక్కువ దూరంతో కూడిన అత్యంత నిటారైన 14 కిలోమీటర్ల బాల్తాల్ మార్గం ద్వారా ఈ యాత్ర ప్రారంభమవుతుంది. జమ్మూ డివిజన్ కమీషనర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ, జమ్మూ డివిజన్ వ్యాప్తంగా దాదాపు 55 వేల మంది యాత్రికులకు వసతి కల్పించడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

**NSD**

------------------------------

**T20 CRICKET - IND VS ENG**

పురుషుల క్రికెట్‌లో, భారత్-ఇంగ్లాండ్ జట్ల మధ్య 5 మ్యాచ్‌ల టీ20 అంతర్జాతీయ సిరీస్‌లో భాగంగా ఈ రోజు చెస్టర్-లీ-స్ట్రీట్‌లోని రివర్‌సైడ్ గ్రౌండ్‌లో మొదటి మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 10 గంటలకు ప్రారంభం కానుంది. గత సిరీస్‌లో ఐర్లాండ్ చేతిలో 2-0 తో ఎదురైన అనూహ్య ఓటమి నుండి కోలుకుని, శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలోని టీమిండియా మళ్లీ పుంజుకోవాలని చూస్తోంది. రెండవ టీ20 మ్యాచ్ శనివారం మాంచెస్టర్‌లో జరగనుండగా, మూడవ మ్యాచ్ జూలై 7న నాటింగ్‌హామ్‌లో జరుగుతుంది. జూలై 11న ముగిసే ఈ టీ20 సిరీస్‌లోని చివరి రెండు మ్యాచ్‌లకు ьриcтоల్, సౌతాంప్టన్ వేదికలు కానున్నాయి.

**NSD**

------------------------------

**REV. FIFA WORLD CUP**

ఫుట్‌బాల్‌లో, ఈ ఉదయం న్యూయార్క్‌లోని న్యూజెర్సీ స్టేడియంలో జరిగిన రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్‌లో ఫ్రాన్స్ 3-0 తేడాతో స్వీడన్‌ను ఓడించి రౌండ్ ఆఫ్ 16 లోకి దూసుకెళ్లింది. టెక్సాస్‌లో జరిగిన మ్యాచ్‌లో నార్వే 2-1 తేడాతో ఐవరీ కోస్ట్‌ను ఓడించి రౌండ్ ఆఫ్ 16 కు అర్హత సాధించింది. ఆదివారం రాత్రి జరగబోయే రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో నార్వే జట్టు బ్రెజిల్‌తో తలపడనుంది.

**NSD**

------------------------------

**REV. PM-IRAN PRESIDENT**: Prime Minister Narendra Modi held a telephone conversation with the Iranian President Dr. Masoud Pezeshkian yesterday. During the talks, President Pezeshkian briefed Mr Modi on the recent developments in West Asia and the way forward. The Prime Minister welcomed the understanding reached, and reiterated India's consistent position that all issues must be resolved through dialogue and diplomacy. Mr Modi reiterated the need for continued efforts to ensure lasting peace and stability in the region, and for safeguarding freedom of navigation and commerce. **Iranian President also appreciated Prime Minister Modi's personal role in supporting peace, stability, and regional cooperation during their telephonic conversation. According to the Embassy of Iran in India, during the conversation, President Pezeshkian expressed his satisfaction with the successful planning and hosting of the BRICS Energy Ministers' Meeting in India. He voiced hope that cooperation and engagement between the Iran and India within multilateral frameworks such as BRICS would continue to expand. Emphasising Iran's commitment to strengthening and deepening relations with India, the Iranian President said that the relations between the two countries are founded on a long-standing historical legacy and mutual respect.**

**JAPAN - PM VISIT**: Japanese Prime Minister Sanae Takaichi is arriving in New Delhi this evening on a three-day visit to India. This marks her first official visit to India. She will attend the 16th India-Japan Annual Summit

tomorrow with Prime Minister Narendra Modi. The Summit will provide an opportunity for both sides to review and strengthen the full spectrum of bilateral cooperation as well as exchange views on regional and global issues of mutual interest. Our correspondent reports that India and Japan share a long-standing friendship rooted in centuries of cultural and civilizational exchange, spiritual affinity, and shared values of freedom, democracy and respect for the rule of law. ***India-Japan bilateral relationship was elevated to a Special Strategic and Global Partnership in 2014. As the two countries approach the 75th anniversary of the establishment of diplomatic relations in 2027, cooperation continues to deepen across a wide range of sectors. These include trade and investment, economic security, defense and security, science and technology, culture, and people-to-people ties.***

**GOVT- CUSTOM DUTY**: Government has extended full customs duty exemption on critical petrochemical products in view of ongoing conflict in West Asia till 15th July 2026. Centre had earlier provided a full customs duty exemption till yesterday, as a temporary and targeted relief due to consequent disruptions in global supply chains. The exemption was provided to ensure sufficient availability of petrochemicals in the domestic market as Indian petroleum companies had been asked to concentrate on the production of LPG during this period. As the situation is gradually normalizing, this move will ensure a smooth and non-disruptive transition for the affected sectors. The list of products covered remains the same as notified earlier. The Government remains committed to supporting India's manufacturing sector. The exemption is expected to benefit a wide range of sectors dependent on petrochemical feedstock and intermediates, including plastics, packaging, textiles, pharmaceuticals, chemicals, automotive components and other manufacturing segments.

**VB-G-RAM-G-WAGE RATE**: The Central Government has notified revised wage rates under the Viksit Bharat - Guarantee for Rozgar and Ajeevika Mission (Gramin), VB-G RAM G Act, 2025, effective from today. According to the notification issued by the Rural Development Ministry, wage rates

have been enhanced across all States and Union Territories. It said for the first time, an interim base wage rate of three hundred rupees per day has been introduced, ensuring that no notified wage under the programme falls below this level. The national average wage has risen from 298.8 rupees per day under MGNREGA to 327.4 rupees per day under VB-G RAM G, marking an average increase of over 10 percent.

**T20 CRICKET - IND VS ENG**: In Men's Cricket, India will take on England

in the first T20 International of the 5-match series at the Riverside Ground in Chester-le-Street today. The match is scheduled to begin at 10 PM, Indian Time. Shreyas Iyer-led Indian side will look to bounce back from their shocking 2-nil defeat to Ireland in the last series. All eyes will be on young sensation Vaibhav Sooryavanshi, who received his maiden senior Indian Team call-up for the Ireland series but did not get a debut in Belfast. Meanwhile, the second T20I will be played at Manchester on Saturday, while the third match will be at Nottingham on 7th of July. Bristol and Southampton will host the final two matches of the T20 series, which concludes on 11th of July.

**REV. FIFA WORLD CUP**: In Football, Kylian Mbappe further enhanced his

FIFA World Cup legacy to lead France to a comfortable win against Sweden. In the Round of 32 clash, France defeated Sweden 3-0 at New York's New Jersey Stadium this morning to storm into Round of 16. Mbappe struck twice to take his World Cup tally to 18 goals, now two clear of Miroslav Klose and only one behind Lionel Messi. Earlier, Norway beat Ivory Coast 2-1 in Texas, USA to advance to the Round of 16. Norway will now face Brazil in the Round of 16 on Sunday night.

**EVE PREZ- AP VISIT:** President Droupadi Murmu today called upon students to use education as a means to build an equitable and inclusive society while addressing the first convocation of the Central Tribal University of Andhra Pradesh in Visakhapatnam. She said educated youth should not work only for their own progress but also strive to uplift the weaker sections and contribute to nation-building. The President urged

students to become agents of social transformation, saying education should go beyond securing employment and help strengthen society, culture, traditions and economic progress. She said institutions established

with the objective of social justice, such as the Central Tribal University, have a greater responsibility to promote tribal education, healthcare, skill development, livelihoods and forest rights. The President said the benefits of modern science should reach every section of society while preserving India's rich heritage. She appreciated the University's initiatives, including its Science and Technology Hub, Tribal Skill Development Centre and grassroots development programmes for tribal empowerment. She also stressed the need to preserve tribal languages and dialects and lauded the University's documentation of the dialects of tribal communities, including the Koya and Savara.

**AMARNATH-YATRA:** Elaborate arrangements for accommodation of 55 thousand pilgrims have been put in place for the annual Amarnath Yatra, with the focus on enhanced security. Lieutenant Governor Manoj Sinha, who is also the chairman of the Shri Amarnath Shrine Board will flag off the first convoy. The 57-day pilgrimage to the 3 thousand 880 metre high Amarnath cave shrine will commence on 3rd July. The Yatra will commence from the traditional 48-kilometers Nunwan-Pahalgam route in Anantnag district and the shorter but steeper 14-kilometer Baltal route in Ganderbal district. Divisional Commissioner of Jammu Ramesh Kumar said that arrangements have been made to accommodate around 55 thousand pilgrims across the Jammu division.